నిరసనలు.. నిలదీతలు

మూడో రోజూ గ్రామసభల్లో అదే పరిస్థితి

గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి

రుద్రూర్‌లో గ్రామస్తులను సముదాయిస్తున్న కార్యదర్శి

బోధన్ పట్టణంలోని 24వ వార్డులో..

భీమ్‌గల్ మండలం పురాణిపేట్‌లో..

నమస్తే తెలంగాణ యంత్రాంగం, జనవరి 23: ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు కోసం చేపడుతున్న గ్రామసభల్లో నిరసనలు, నిలదీతలు కొనసాగుతున్నాయి. జిల్లావ్యాప్తంగా గురువారం మూడో రోజు నిర్వహించిన గ్రామసభల్లో కూడా అదే పరిస్థితి పునరావృతం అయ్యింది. అర్హులైన తమ పేర్లు జాబితాలో లేవని, అనర్హులకు ప్రభుత్వ పథకాలు ఎలా కేటాయిస్తారని ప్రజలు సంబంధిత అధికారులను నిలదీశారు. అర్హుల జాబితాలో తమ పేర్లు రాలేదని పలువురు మహిళలు ధర్పల్లి గ్రామ సభలో మండల ప్రత్యేకాధికారి, డీపీవో శ్రీనివాస్, ఎంపీడీవో బాలకృష్ణ ఎదుట వాపోయారు. అనర్హుల పేర్లు తొలగించి, అర్హులకు చోటు కల్పిస్తామని ఆయన తెలిపారు. తమ ఇంటి స్థలం ఫొటోలు తీసుకున్నా.. ఇందిరమ్మ ఇల్లు ఎందుకు మంజూరు కాలేదని డిచ్‌పల్లి మండలం ఘన్‌పూర్‌లో మహిళలు అధికారులను నిలదీశారు. ఇండ్లు ఉన్నవారి పేర్లే మళ్లీ జాబితాలో ఉన్నాయని అధికారులతో వాగ్వాదానికి దిగడంతో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. డిచ్‌పల్లి సీఐ మల్లేశ్, ఎస్సై సత్యం, ఏఎస్సై హమీద్, సిబ్బంది అక్కడికి చేరుకొని మహిళలను సముదాయించే ప్రయత్నం చేయగా.. పోలీసులు అడ్డుకోవడం ఏంటని మండిపడ్డారు. మరోసారి దరఖాస్తు చేసుకుంటే సర్వే జరిపి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు మంజూరు చేస్తామని మండల ప్రత్యేకాధికారి యోహాన్ తెలిపారు. మండలంలోని ఆరేపల్లి, బర్దీపూర్, సుద్దులం, ముల్లంగి, మిట్టాపల్లి, మిట్టాపల్లి తండాలో గ్రామ సభలు కొనసాగాయి. కోటగిరి మండలంలోని బస్వాపూర్, అడ్కాస్‌పల్లి, పొతంగల్ మండలంలోని హెగ్డోలిలో నిర్వహించిన గ్రామసభల్లో బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్ పాల్గొన్నారు. జాబితాలో పేర్లు లేని వారు మరోసారి దరఖాస్తు చేసుకోవాలని, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల జాబితాపై రుద్రూర్‌లో పలువురు అభ్యంతరం తెలిపారు. ఇంటికోసం దరఖాస్తు చేసుకోకుండానే జాబితాలో పేర్లు రావడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. రాణంపల్లిలో అనర్హులతో జాబితా తయారు చేశారని అధికారులపై ప్రజలు మండిపడ్డారు. రాయకూర్ క్యాంప్, అక్బర్‌నగర్‌లో సభలు రసాభాసగా సాగాయి.

నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి స్వగ్రామం జలాల్‌పూర్‌లో ఇందిరమ్మ ఆత్మీయ భరోసాపై అధికారులను కూలీలు నిలదీశారు. భూమి ఉన్న వారినే అర్హులుగా జాబితాలో చేర్చారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆర్డీవో రాజేంద్రకుమార్, తహసీల్దార్ అనిరుధ్ చెప్పినా.. వినకపోవడంతో పోలీసులు నచ్చజెప్పారు. లింగితండాలో కూడా కూలీలు ఆగ్రహం వ్యక్తంచేశారు. బాల్కొండలో రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్లను పేదలకు కాకుండా పెద్దలకు ఇచ్చారని గ్రామస్తులు ఆరోపించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య వాగ్వాదం చోటుచేసుకున్నది. గ్రామసభలో తనకు మైక్ ఇవ్వకపోవడంతో తాను ఆత్మహత్య చేసుకుంటానని మహ్మద్ ఇఫ్తార్ అనే వ్యక్తి ఆందోళనకు దిగాడు. బోధన్ మండలంలోని అమ్దాపూర్, భవానీపేట్, బండర్‌పల్లి, పెంటాకలాన్, సిద్దాపూర్ గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభలు నిలదీతల మధ్య కొనసాగాయి. వేల్పూర్ మండలంలోని జాన్కంపేట్ గ్రామంలో సంక్షేమ పథకాలకు అనర్హులను ఎలా ఎంపిక చేశారని ఎంపీడీవో బాలకిషన్‌ను గ్రామస్తులు నిలదీశారు. నవీపేటలో అర్హుల పేర్లు జాబితాలో లేవంటూ గ్రామస్తులు ఎంపీడీవో నాగనాథ్‌ను నిలదీశారు. మోర్తాడ్ మండలంలోని దోన్‌పాల్, శెట్‌పల్లి గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభల్లో ప్రజలు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డుల విషయంలో అధికారులను నిలదీశారు. ముప్కాల్‌లో నిర్వహించిన గ్రామసభలో గ్రామస్తులు అడిగే ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేక అధికారులు వెళ్లిపోయారు. ఎడపల్లి మండలంలోని పలు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. పోచారంలో అర్హుల జాబితాలో తమ పేర్లు లేవని, అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించలేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.బోధన్ పట్టణంలోని పలు వార్డుల్లో వార్డు సభలు నిర్వహించారు. 24వ వార్డులో అర్హుల జాబితాలో తమ పేర్లు లేవని ప్రశ్నించిన ఓ వ్యక్తికి సదరు వార్డుసభ అధికారి శ్రీనివాస్ నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారు. తమదగ్గర ఉన్న సమాచారం మాత్రమే తమకు తెలుసని, మిగతా వివరాలకు కమిషనర్‌ను అడగాలని అనడంతో మరి మీరెందుకు వచ్చారంటూ ప్రజలు నిలదీశారు. భీమ్‌గల్ మండలంలోని పలు గ్రామాల్లో అధికారులను ప్రజలు నిలదీశారు. దాబా ఇండ్లు ఉన్నవారినే మళ్లీ ఇందిరమ్మ లబ్ధిదారులుగా ఎంపిక చేశారని మండిపడ్డారు. ఏర్గట్ల మండలంలోని తొర్తి గ్రామంలో అధికారులు పలు పథకాలకు ఎంపికైన వారి పేర్లు చదివి వినిపిస్తుండగా గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్హులను ఎంపిక చేయకపోతే ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

నగరంలోని మిర్చి కాంపౌండ్‌లో నిర్వహించిన వార్డు సభకు తరలివచ్చిన ప్రజలు

ముప్కాల్‌లో అధికారులను ప్రాదేయపడుతున్న మహిళ

ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

బోధన్ రూరల్, జనవరి 23: రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26 నుంచి గ్రామసభల ద్వారా సేకరించిన వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. గురువారం బోధన్ మండలంలోని బండర్‌పల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో కలెక్టర్ పాల్గొన్నారు. గ్రామసభలో వచ్చిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయించాలని ఆదేశించారు. ఆయన వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, బోధన్ ఎంపీడీవో బాలగంగాధర్, అధికారులు ఉన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో వ్యక్తికి జైలు శిక్ష

రుద్రూర్, జనవరి 23: మద్యం తాగి వాహనం నడిపిన వర్ని మండలానికి చెందిన ఓ వ్యక్తికి జైలు శిక్ష పడిందని ఎస్సై రమేశ్ తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వ్యక్తిని బోధన్ స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ శేషతల్పసాయి ఎదుట గురువారం హాజరు పర్చామన్నారు. ఆమె సదరు వ్యక్తికి ఒక రోజు జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించారని తెలిపారు.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

జక్రాన్‌పల్లి, జనవరి 23: విద్యుత్ అధిక లోడ్‌ను తగ్గించేందుకు కొత్తగా ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేస్తున్నామని ట్రాన్స్‌కో డీఈ ఉత్తం జాడే అన్నారు. మండలంలోని మునిపల్లిలో 100కేవీ, లక్ష్మాపూర్‌లో 15కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎస్ఈ భరత్‌కుమార్, ఏఈ ప్రవీణ్‌కుమార్, ఎస్ఎల్ఐ భాస్కర్, లైన్ ఇన్‌స్పెక్టర్ జావీద్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

బాలికల కాలేజీని సందర్శించిన ఎమ్మెల్యే

ఖలీల్‌వాడి, జనవరి 23: నగరంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గురువారం సందర్శించారు. కాలేజీలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రిన్సిపాల్ తన సొంత డబ్బుతో కళాశాల ఆవరణలో మొక్కలు పెంచడాన్ని గమనించి అభినందించారు.

బైక్ చోరీ

వినాయక్‌నగర్, జనవరి 23: నగరంలోని ఫోర్త్ టౌన్ ఏరియాలో బుధవారం రాత్రి బైక్ చోరీ జరిగింది. ముఖానికి ముసుగు ధరించిన ఓ దుండగుడు పూలాంగ్ పరిధిలోని యాదగిరి బాగ్ కాలనీలో ఇంటి ఎదుట నిలిపిన బైక్‌ను చోరీ చేశాడు. బైక్‌ను కొద్ది దూరం నెట్టుకుంటూ వెళ్లిన అతడు.. అనంతరం స్టార్ట్ చేసి పారిపోయాడు. ఈ దృశ్యాలు కాలనీలోని ఓ ఇంటి ఎదుట ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలో రికార్డు అయ్యాయి. అదే కాలనీలోని ఓ భవనంలో పనిచేసే వాచ్‌మన్ సెల్‌ఫోన్‌ను పక్కన పెట్టి నిద్రపోగా.. దానిని దుండుగులు అపహరించుకుపోయారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు సీసీ కెమెరాల రికార్డును పరిశీలించారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

గోశాలలో అగ్నిప్రమాదం

వినాయక్‌నగర్, జనవరి 23: నగరంలోని గాజుల్‌పేట్ పెద్ద రాంమందిరంలోని గోశాలలో గురువారం అగ్నిప్రమాదం సంభవించింది. గోశాలలో అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో చుట్టుపక్కల వారు గమనించి నీళ్లు పోసి మంటలను ఆర్పేందుకు ప్రయత్నించారు. గోశాలలో ఉన్న ఆవులను బయటికి పంపించారు. ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించడంతో అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకొని మంటలను ఆర్పివేశారు. అప్పటికే అక్కడ ఉన్న గడ్డివాము పూర్తిగా కాలిబూడిదైంది. విషయం తెలుసుకున్న రెండో ఠాణా ఎస్సై యాసిర్ అరాఫత్ ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు.


నిజామాబాద్‌లో నేతాజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న జడ్పీ మాజీవైర్మన్ విఠల్‌రావు తదితరులు

నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని గురువారం జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

- నమస్తే తెలంగాణ యంత్రాంగం, జనవరి 23

అర్హులకే సంక్షేమ పథకాలు అందేలా చూడాలి

వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సారంగాపూర్, జనవరి 23: అర్హులకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని కోరుతూ పలువురు బీఆర్ఎస్ నాయకులు కోరారు. ఈ మేరకు బీఆర్ఎస్ నాయకులు అక్బర్, రాజు, అప్సర్, గులాబ్ సింగ్ తదితరులు నగర కమిషనర్‌ను గురువారం కలిసి వినతిపత్రం అందజేశారు. సారంగాపూర్, డెయిరీ ఫారం, గోడౌన్ చౌరస్తాల్లో అర్హులకు పథకాలు మంజూరయ్యేలా చూడాలన్నారు. 22న సారంగాపూర్‌లో వార్డు సభ నిర్వహించిన అధికారులు, అర్హుల పేర్లు గోడపై అతికించకుండానే వెళ్లిపోయారన్నారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/s Shriram Finance Ltd, Armoor Branch** Dist. Nizamabad agreed to accord Loan to **Borrower:** Mulugu Shyam S/o. Ananth Rao, Age 31 Yrs, Occ: Business, R/o H.No.14-75/2 Vannel X Road, Balkonda (V&M) Nizamabad (Dist) on mortgage of the schedule referred plot property of **Mulugu Laxmi W/o. Ananth Rao** The above prospective Loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice

SCHEDULE OF THE PROPERTY

The Open plot No.23 in Survey No. 1318/ఆ admeasuring total site area of **Plot 36'-0" x (57'-0" + 61'-3")/2 = 2128.50 Sq.fts or 236.50 Sq.Yds or 197.74 Sq.Mtrs** situated at Balkonda Village and Mandal, Nizamabad District, within the limits of Gram Panchayat Balkonda, Mandal Parishad: Balkonda, District and Zilla Parishad Nizamabad Regn. District Nizamabad and Registration Sub Dist Armoor

Bounded as Below: North: Plot No.22, **South:** Plot No.24, **East:** 30'-0" wide Road, **West:** Land of Others

Sd/- R.JAGADISHWER RAO, Advocate Subhashnagar, Nizamabad, Cell: 9848094409

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/s Shriram Finance Ltd, Armoor Branch** Dist. Nizamabad agreed to accord Loan to Borrower: Derangula Yesu Babu S/o. Derangula Samyel, Age 22 Yrs, Occ: Business, R/o H.No.3-151/2, Mamidipally, Armoor Town and Mandal, Nizamabad (Dist) on mortgage of the schedule referred plot property of **Derangula Prabhu Kumar S/o. Derangula Samyel.** The above prospective Loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property. Hence this notice

SCHEDULE OF THE PROPERTY

Layout Plot No.24, in Survey No.482/2, in L.P.No.2/83 admeasuring total site area of Plot 40'-0" X 60'-0" = 2400.00 Sq.fts Or 266.66 Sq.Yds or 223.26 Sq.Mts, situated at Perkit Village of Armoor Mandal, Municipality Armoor, Mandal Parishad: Armoor, District and Zilla Parishad: Nizamabad, Registration District Nizamabad and Registration Sub District Armoor

Bounded as Below: North: Plot No.23, **South:** Plot No.25, **East:** Plot No.16, **West:** 20'-0" feets wide Road

Sd/- R.JAGADISHWER RAO, Advocate Subhashnagar, Nizamabad, Cell: 9848094409

చోరీలపై అప్రమత్తంగా ఉండాలి : ఏసీపీ

సమావేశానికి హాజరైన వస్త్ర వ్యాపారులు, యజమానులు

వినాయక్‌నగర్, జనవరి 23: దొంగతనాలు జరగకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్‌రెడ్డి అన్నారు. వన్‌టౌన్ ఎస్‌హెచ్‌వో రఘుపతితో కలిసి ఆయన గురువారం నగరంలోని వస్త్ర భవన్‌లో వ్యాపారులు, యజమానులకు అవగాహన కల్పించారు. వ్యాపారులు సెక్యూరిటీ గార్డులను నియమించుకోవాలని, దుకాణాలకు హై సెక్యూరిటీ తాళాలు ఉపయోగించాలని, నగదు లావాదేవీలు తగ్గించి, డిజిటల్ పేమెంట్స్ చేయాలని సూచించారు. హై రెజల్యూషన్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, షాపులో అలారం సిస్టంను ఏర్పాటు చేసుకొని, దానిని పోలీస్‌స్టేషన్‌కు అనుసంధానం చేయాలన్నారు. నగదు, బంగారం తరలించే వాహనాలకు జీపీఎస్ ట్రాకింగ్ సిస్టం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అవగాహన సదస్సులో 80మంది వస్త్ర వ్యాపారులు, యజమానులు పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీకి డెడ్‌బాడీ అందజేత

ఖలీల్‌వాడి, జనవరి 23: నగరానికి చెందిన ప్రముఖ చర్మ వైద్యుడు విద్యాసాగర్ గురువారం మరణించారు. అతడి మృతదేహాన్ని కుటుంబీకుల సహకారంతో ఇండియన్ మెడికల్ అసోసియేషన్, ఆఫీసర్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీకి అందజేశారు. వైద్యులు సంతాపం ప్రకటించారు. ఐఎంఏ అధ్యక్షుడు ఆజ్జ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి విక్రం రెడ్డి, రాష్ట్ర ముఖ్య సలహాదారుడు డాక్టర్ రవీందర్‌రెడ్డి, వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జలగం తిరుపతి రావు, ప్రభుత్వ దవాఖాన పర్యవేక్షకుడు డాక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చర్యలు తీసుకోవాలి

మోర్తాడ్, జనవరి 23: ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పసులరామ్మూర్తిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ మోర్తాడ్ మండల కమిటీ నాయకులు గురువారం ఎస్సై విక్రమ్‌కు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో చెప్పాల గంగాధర్, భూమేశ్వర్, గురువయ్య తదితరులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

భోజనాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

బోధన్, జనవరి 23: గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు మెనూ ప్రకారమే భోజనాలు అందించాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు సూచించారు. గురువారం బోధన్ పట్టణ శివారులోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని స్టోర్ రూం, కిచెన్, డైనింగ్ హాల్‌ను పరిశీలించారు. విద్యార్థుల కోసం వండిన వంటలను పరిశీలించడంతోపాటు, గురువారం మెనూ ప్రకారం వంటలు చేశారా? లేదా అని పరిశీలించారు. వంటలు చేసేసమయంలో పరిశుభ్రత పాటించాలని అన్నారు. ఇబ్బందులుంటే తన దృష్టికి తేవాలని ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్‌కు సూచించారు. కలెక్టర్ వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ఉపాధ్యాయులు ఉన్నారు.

మోడల్ పేపర్స్ పంపిణీ

నవీపేట, జనవరి 23: మండల కేంద్రంలో ఏఐఎంఐఎం ఆధ్వర్యంలో ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాల పదోతరగతి విద్యార్థులకు మోడల్ పేపర్స్‌ను పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా మలక్‌పేట్ ఎమ్మెల్యే అహ్మద్‌బిన్ అబ్దుల్లా బాలాల సాహాబ్ హాజరై విద్యార్థులకు వాటిని అందజేశారు.

అవగాహన లేకుండా మాట్లాడొద్దు

- ఎమ్మెల్యే వేములపై కాంగ్రెస్ నాయకులు ఆరోపణలు చేస్తే సహించం
- విలేకరులతో బీఆర్ఎస్ నాయకులు

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

వేల్పూర్, జనవరి 23: కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌రెడ్డి అవగాహన లేకుండా మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డిపై విమర్శలు చేస్తే సహించేదిలేదని బాల్కొండ నియోజకవర్గంలోని బీఆర్ఎస్ మండల కన్వీనర్లు శేఖర్‌రెడ్డి, ఏలియా, పుర్ణానందం, నాగధర్‌రెడ్డి, దేవేందర్, దొన్కంటి నర్సయ్య, ప్రవీణ్‌రెడ్డి హెచ్చరించారు. మండల కేంద్రంలో గురువారం వారు విలేకరులతో మాట్లాడారు. బీఆర్ఎస్ సర్కారు హయాంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాయని, లబ్ధిదారుల వద్ద డబ్బులు తీసుకోలేదని అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ నాయకులు అధికారులను భయపెట్టి వారికి నచ్చిన వారికి పథకాలను ఇప్పించుకుంటున్నారని అన్నారు. ఇసుక మాఫియాకు నియోజకవర్గం అడ్డాగా మారిందన్నారు. అనుమతులు లేకుండా వాగుల నుంచి కాంగ్రెస్ నాయకులు ఇష్టారాజ్యంగా ఇసుక తరలిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు రూ.లక్షతో పాటు, తులం బంగారం ఇచ్చే వరకూ తాను చెక్కులు పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొనబోనని ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి ఇటీవల ప్రకటించారని వారు అన్నారు. చెక్కుల పంపిణీని ఎమ్మెల్యే అడ్డుకుంటున్నారని ఆరోపించడం తగదన్నారు. డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డికి ఎమ్మెల్యే వేములను విమర్శించే నైతిక హక్కులేదన్నారు. నియోజకవర్గాన్ని ప్రశాంత్ రెడ్డి ఎంతో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ నాయకులకు దమ్ముంటే ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయించి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేయించాలని హితవు పలికారు. సమావేశంలో మాజీ ఎంపీపీ ఆర్మూర్ మహేశ్, మాజీ జడ్పీటీసీ గంగాధర్, రవి, మోహిస్, మాజీ వైస్ ఎంపీపీ రేగుల్ల రాములు, మిట్టాపల్లి మహిపాల్, బబ్బురు ప్రతాప్, సుంకరి రాము, దాసు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో యువకుడి ఆత్మహత్య

ఆర్మూర్‌టౌన్, జనవరి23: పట్టణంలోని నల్లపోచమ్మ కమాన్‌కు చెందిన పాల్చి అభిలాష్(23) ఆర్థిక ఇబ్బందులతో గురువారం ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్‌హెచ్‌వో సత్యనారాయణ గౌడ్ కథనం మేరకు.. పట్టణంలోని పోచమ్మ గల్లీకి చెందిన పాల్చి అభిలాష్ కూలీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఆర్థిక ఇబ్బందులు ఎక్కువకావడంతో గురువారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్‌వో తెలిపారు.

మద్యం సేవించి 100 నంబర్‌కు డయల్ చేసిన వ్యక్తికి జైలుశిక్ష

శక్కర్‌నగర్, జనవరి 23: మద్యం సేవిస్తూ పలుమార్లు 100 నంబర్‌కు ఫోన్‌చేసి పోలీసులను ఇబ్బందిపెట్టడంతోపాటు సమయం వృథా చేసిన బోధన్ పట్టణంలోని గోశాలకు చెందిన షేక్ షారూఖ్‌కు ఒకరోజు జైలుశిక్ష విధిస్తూ సెకండ్‌క్లాస్ మెజిస్ట్రేట్ శేషతల్ప శాయి గురువారం తీర్పు చెప్పారు. ఈ వ్యక్తిపై పట్టణ సీఐ వెంకటనారాయణ కేసు నమోదు చేసి న్యాయస్థానంలో హాజరు పర్చగా, జైలుశిక్ష విధిస్తూ కోర్టు తీర్పు చెప్పింది.

బహిరంగ స్థలంలో మద్యం సేవించిన ఇద్దరికి..

బోధన్ శివారులోని బహిరంగ స్థలంలో మద్యం సేవించిన వ్యక్తులను కోర్టులో హాజరు పర్చగా ప్రభుత్వ కార్యాలయాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేయాలని న్యాయమూర్తి తీర్పు చెప్పారు. ఈ వ్యక్తులతో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేయించాలని పోలీసులను ఆయన ఆదేశించారు.

వరదకాలువకు నీటివిడుదల నిలిపివేత

మోర్తాడ్, జనవరి 23: ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గురువారం మధ్యాహ్నం ఒంటిగంటకు వరద కాలువకు శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ అధికారులు నీటివిడుదలను నిలిపివేశారు. ప్రాజెక్ట్ నుంచి కాకతీయ కాలువకు 4వేల క్యూసెక్కులు, లక్ష్మీకాలువకు 250 క్యూసెక్కులు, అలీసాగర్ ఎత్తిపోతలకు 397 క్యూసెక్కులు, గుత్ప ఎత్తిపోతలకు 259 క్యూసెక్కులు, సరస్వతీ కాలువకు 700 క్యూసెక్కులు, మిషన్ భగీరథకు 231 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 1091అడుగులు (80.5టీఎంసీలు) కాగా ప్రస్తుతం 1083.20అడుగులు (54.292 టీఎంసీలు) నీటినిల్వ ఉన్నది.

12 మందికి వ్యాసెక్టమీ ఆపరేషన్లు

మోర్తాడ్, జనవరి 23: మండల కేంద్రంతోని సీహెచ్‌సీలో గురువారం వ్యాసెక్టమీ క్యాంపు నిర్వహించారు. 12 మందికి వ్యాసెక్టమీ ఆపరేషన్లు చేశారు. డీఎంహెచ్‌లో రాజశ్రీ, డిప్యూటీ డీఎంహెచ్‌వో రమేశ్ దవాఖానను సందర్శించి కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. దవాఖానలోని అన్ని గదులను పరిశీలించారు. శిబిరంలో డాక్టర్లు రవీందర్, ప్రవీణ్‌కుమార్, హెచ్ఈవో సాయన్న, సూపర్‌వైజర్ మారుతి తదితరులు పాల్గొన్నారు.

సెల్ ఫోన్ల అందజేత

శక్కర్‌నగర్, జనవరి 23: బోధన్ పట్టణంలోని వివిధ ప్రాంతాల నుంచి పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను రికవరీ చేసిన పోలీసులు గురువారం యజమానులకు అప్పగించారు. ఫోన్లు పోగొట్టుకున్న బాధితులు చేసిన ఫిర్యాదు మేరకు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా 14 ఫోన్లను రికవరీ చేసినట్లు పట్టణ సీఐ వెంకటనారాయణ తెలిపారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

ఏర్గట్ల, జనవరి 23: మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్సై రాము అన్నారు. గంజాయి నిర్మూలనపై సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన పోస్టర్‌ను తొర్తిలో ఎస్సై ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీవో శివచరణ్, సోషల్ జస్టిస్ ఫర్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ మండల అధ్యక్షుడు సల్ల నవీన్, ఉపాధ్యక్షుడు తోపారం రాజ్‌కుమార్, ఆర్ఐ సదానంద్ పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి చేయూత

నవీపేట, జనవరి 23: మండల కేంద్రంలోని తాడ్‌గామ కు చెందిన నిరుపేద ఏగరి గంగారాం బుధవారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మీ కోసం మేము సేవా సంస్థ వ్యవస్థాపకుడు రఘుపతి లక్ష్మయ్య, సంస్థ సభ్యులు రూ.10 వేల సాయాన్ని బాధిత కుటుంబానికి అందజేశారు. సంస్థ సభ్యులు మోహన్, మహేశ్, మహిపాల్, ధనంజయ్, సూరిబాబు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యార్థికి అభినందన

విద్యార్థిని సత్కరిస్తున్న జడ్పీ మాజీ చైర్మన్ విఠల్‌రావు

నవీపేట, జనవరి 23: విశ్వం ఎడ్యూటెక్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన అబాకస్, వేదిక్ మ్యాథ్స్ రాష్ట్ర స్థాయి పోటీలకు మండలంలోని అనంత విద్యానికేతన్‌కు చెందిన సారారం నవదీప్ ఎంపిక కావడం అభినందనీయమని జడ్పీ మాజీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు పేర్కొన్నారు. ఈనెల 9న నిర్వహించిన పరీక్షలో 20 మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపిక కాగా వీరిలో నవదీప్ ఉండడం గొప్ప విషయమని అన్నారు. జిల్లా స్థాయి పరీక్షలో ఇదే పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ మకునూరి కార్త